# గ్రానైట్ లారీల బీభత్సం భయాందోళనలో ప్రజలు

● నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడును తరలిస్తున్న గ్రానైట్ లారీ







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం)అక్టోబర్ 21:** అదుపుతప్పి అతివేగంగా వచ్చి మంగళవారం తెల్లవారు జామున పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిపై డివైడర్ ను ఢీ కొట్టిన గ్రానెట్ లారీ సంఘటన వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్ళగా కరీంనగర్ కు చెందిన ఓ గ్రానైట్ కంపెనీ లారీలో భారీ గ్రానైట్ రాళ్లను లోడ్ గా చేసుకుని కరీంనగర్ నుండి తొర్రూరు మీదుగా ఖమ్మం వెళ్తున్న క్రమంలో మంగళవారం తెల్లవారుజామున ఒక్కసారిగా పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వద్ద లారీ డివైడర్ వైపు దూసుకెల్లగా అందులోని గ్రానైట్ రాళ్లు రోడ్డుపై పడడంతో ప్రయాణికులు పాదచారులు ఎవరు ఆ సమయంలో లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. లారీ ఇంజన్ ముందు బాగా మాత్రం నుజ్జునుజ్జు అయి లారీ డ్రైవర్ క్లీనర్ లకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించినట్లు సమాచారం. ఏపీ39 యూఏ 7299 నెంబర్ గల లారీ కరీంనగర్ కు గ్రానైట్ కంపెనీకి సంబంధించిన లారీగా గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు తెలియాల్సి ఉంది.లారీని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు..

## వస్రం తండా గ్రామం శోకసంద్రం గుగులోత్ జగ్గుమాలు మృతి పట్ల కాంగ్రెస్ నాయకుల సానుభూతి

**మృతదేహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు**

**“మీ కుటుంబం ఒంటరిగా ఉండదు” - భరోసా ఇచ్చిన ఎదళ్ళ యాదవ రెడ్డి**

**నేతల పరామర్శతో జగ్గుమాలు కుటుంబానికి ఊరటనిచ్చిన కాంగ్రెస్ కుటుంబం**

**గ్రామ సీనియర్ నాయకులు, ప్రజలు కలిసి కన్నీటి వీడ్కోలు**

**సేవా పథంలో నిలిచిపోయిన గుగులోత్ జగ్గుమాలు జ్ఞాపకాలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 21:** నెల్లికుదురు మండలం వస్రం తండా గ్రామం నిన్న మౌనంగా మారింది. గ్రామానికి సేవలందిస్తూ, అందరి మనసుల్లో మంచి పేరును సంపాదించిన గుగులోత్ జగ్గమాలు అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ వార్త తెలిసి, మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి ,ఎక్స్ జెడ్పిటిసి హెచ్చు వెంకటేశ్వర్లు , మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్ , సీనియర్ నేతలు వోలబోజు వెంకటేశ్వర్లు, జగన్ బాబు ఓ బి సి మండల అధ్యక్షులు ఆకుల నరసయ్య తక్షణమే గ్రామానికి చేరుకున్నారు.వారు గుగులోత్ జగ్గుమాలు వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ నాయక్, సీనియర్ నాయకులు బండపెల్లి కృష్ణ, జి. రవి నాయక్, మల్లారెడ్డి, వి. యాదగిరి, వీ. రెడ్డి పుల్లయ్య, కె. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుగొండ ఆటో యూనియన్ నిర్మిస్తున్న మైసమ్మ ఆలయానికి 20,000 రూపాయల విరాళం

**గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్**

**మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులు ఆలయ నిర్మాణం ప్రారంభం**

**ఆలయం చుట్టూ స్టీల్ ఫెన్సింగ్ ఏర్పాటు కోసం సమ్మయ్య గౌడ్ చేత విరాళం“మైసమ్మ తల్లి దీవెనలతో ప్రతి ఒక్కరూ క్షేమంగా ఉండాలి” - ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్**

**హిందూ, ముస్లిం ఐక్యతకు నిదర్శనంగా పెనుగొండ ఆటో యూనియన్ కార్యక్రమం**

**గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, డ్రైవర్లు కలిసి భక్తి సౌభ్రాతృత్వం ప్రతిబింబం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 21:** కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో మత సామరస్యానికి ప్రతీకగా పెనుగొండ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణం జరుగుతోంది. ఈ సందర్భంగా దేవాలయం చుట్టూ ఏర్పాటు చేయనున్న స్టీల్ ఫెన్సింగ్ కోసం గోపా డివిజన్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు, సమ్మయ్య గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ.20,000 విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ, “మైసమ్మ తల్లి దీవెనలతో ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ కుటుంబం సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నాము. గతంలో చెట్టు కింద కొలువై ఉన్న తల్లిని ఇప్పుడు శాశ్వత ఆలయ రూపంలో తీర్చిదిద్దుతున్నాం” అని తెలిపారు.సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ, “మత భేదాలు ఏవి లేవు, భక్తి ఒక్కటే దైవానికి మార్గం. ముస్లిం సోదరులు ఆలయ నిర్మాణంలో ముందడుగు వేయడం సమాజానికి ఆదర్శం” అని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు షేక్ ఇమామ్ పాషా, తాటి వీరన్న, నాంచారి శ్రీను, ఈసాల లక్ష్మయ్య, కొండబత్తుల నరేష్, దేవరపు వెంకన్న, తాటి ఉపేందర్, ముత్యం వెంకన్న, బొమ్మర మల్లయ్య, షేక్ మదార్, తాటి కుమారస్వామి, షేక్ ఇమ్రాన్, షేక్ అమీర్, చిన్నబోయిన వీరన్న, పూణెం సంతోష్, కల్తీ నరసింహారావు పాల్గొన్నారు.



## నిజాంపేటలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో మహా అన్నదాన మహోత్సవం

**పవిత్ర మంగళవారం స్వామి కృపతో కాంతులీనిన నిజాంపేట ఆలయ ప్రాంగణం**

**సేవా యజ్ఞంలో దివ్య దాతలుగా ప్రకాష్-ఉషశ్రీ దంపతులు ముందుకు**

**కుటుంబ ఆరోగ్యం, సమాజ శ్రేయస్సు కోసం చేసిన అపూర్వ దాతృత్వం**

**“అన్నదానం అంటే స్వామి ప్రసాదం పంచడం” - దంపతుల హృదయ వాక్యాలు**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 21:** నిజాంపేటలో ఈ మంగళవారం ఆధ్యాత్మిక ఉత్సాహం ఉప్పొంగింది!శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం దివ్య కాంతులతో నిండిపోయి, భక్తుల ఉత్సాహం తారస్థాయికి చేరింది. స్వామి నామస్మరణతో ప్రతిధ్వనించిన వాతావరణం భక్తుల మనసులను దైవానుభూతిలో ముంచేసింది.ప్రతి మంగళవారం స్వామి ఆశీస్సులతో కొనసాగుతున్న మహా అన్నదాన కార్యక్రమం, ఈసారి మరింత భక్తి, దాతృత్వ తేజంతో సాగింది.ఈ పవిత్ర సేవకు ప్రధాన దాతలుగా నిలిచారు సేవామూర్తులు ప్రకాశ్ – ఉషశ్రీ దంపతులు.ఆ దంపతులు మాట్లాడుతు చెప్పారు “మేము ఈ మహా అన్నదానాన్ని మా కుటుంబ సభ్యుల ఆరోగ్యం, శ్రేయస్సు, అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరి మంగళకాంక్ష కోసం నిర్వహిస్తున్నాం. ఆంజనేయ స్వామి కృప వల్లే ఈ అవకాశం లభించింది. మేము అందిస్తున్నది కేవలం భోజనం కాదు ఎ స్వామి ప్రసాదం! ఈ ప్రసాదం అందరి జీవితాల్లో దివ్యశాంతిని, ఆనందాన్ని తీసుకురావాలని మా హృదయపూర్వక ఆకాంక్ష.”వారి ఆత్మీయత, సేవా మనసు భక్తుల హృదయాలను తాకగా, ఆలయ ప్రాంగణమంతా చప్పట్లతో మారుమోగింది. దంపతుల దాతృత్వాన్ని గుర్తించిన ఆలయ కమిటీభక్తి పరవశంలో మునిగిన ప్రజలు ఆంజనేయ నామస్మరణతో అన్నదానంలో భాగస్వాములై, ఆహారంతో పాటు ఆధ్యాత్మిక తృప్తిని పొందారు.

## లోడి బాలమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 21:**అందరితో అనోన్యతగా ఉంటూ అందరితో ఆప్యాయతగా మాట్లాడుతూ నవ్విస్తూ ఉన్న బాలమ్మ ఈటివల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి చలించిపోయామని ఎలాగైనా వారి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకొని 25000/- నగదుకు బృందంగా ఏర్పడి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని అందించల నిర్ణయాని తీసుకుని వారి కుటుంబానికి తోటి గ్రామ పెద్దల సమక్షంలో ఇవ్వడం జరిగింది.**ఈ బృందంనికి సహకరించిన వారు:**1. రగాటి ఆనంద్ 3000/-2. బీసు శ్రీహరి 2500/-3. మాద రమేష్ ఘట్కేసర్ 2500/-4. మాద మహేష్ 2000/-5. బీసు శ్రీను 1500/-6. బొడిగె నవీన్ 1500/-7. బొడిగె వినయ్ 1000/-8. మాద నవీన్ 1000/-9. నోముల నరేష్ 1000/-10. బండ సాయి కుమార్ 1000/-11. మాద చందర్ 1000/-12. పంజాల సందీప్ 1000/-13. వేములకొండ మహేష్ 1000/-14.లోడి సునీల్ 1000/-15. లోడి సందీప్ 1000/-16. లోడి మల్లేష్ 1000/-17. బీసు నరేష్ 1000/-

## ఇనుగుర్తి గ్రామంలో చెత్త డంపింగ్‌తో ప్రజలు ఇబ్బందులు... పంచాయతీ నిర్లక్ష్యం

**బొంద ప్రాంతంలో చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన భరించలేని స్థాయిలో**

**ఐదు నెలలుగా మూసుకుపోయిన కాల్వ కారణంగా రోడ్డుమీదకి నీటిప్రవాహం**


**పరిశుభ్రత లోపంతో దోమల బెడద, ఆరోగ్య సమస్యల భయం**

**“ఇంటి లోపలే ఉండలేకపోతున్నాం” వెంకన్న ఆవేదన**

**తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి**




**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 21:** ఇనుగుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని బ్రహ్మంగారి బజారు దగ్గర ఉన్న బొంద ప్రాంతంలో చెత్త డంపింగ్ సమస్య తీవ్ర రూపం దాల్చింది. పంచాయతీ నిర్లక్ష్యం కారణంగా చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన భరించలేని స్థాయికి చేరింది. పక్కనే నివసించే ప్రజలు శ్వాస కూడా తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు.స్థానికుడు వెంకన్న మాట్లాడుతూ, “ఆ బొంద నుంచి వస్తున్న దుర్వాసన వల్ల మేము ఇంట్లో ఉండడం చాలా ఇబ్బందిగా మారింది. ఎవరైనా వచ్చి చూడండి, పరిస్థితి భరించలేనిది. ఐదు నెలలుగా కాల్వ మూసుకుపోయి రోడ్డుమీదకి నీళ్లు వస్తున్నాయి. పంచాయతీ సిబ్బంది ఎవరూ పట్టించుకోవడం లేదు” అని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు పరిశుభ్రత సమస్య తక్షణం పరిష్కరించకపోతే దోమలతో పాటు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.




## దంతాలపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ



**తొలి అక్షరం/దంతాలపల్లి అక్టోబర్ 21:** మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పోలీసులు అమరవీరుల సంస్కరణ సభలో భాగంగా మంగళవారం పోలీసులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ అమరవీరుల పోలీసు కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు పోలీసు త్యాగాలు సమాజంలో కొనియాడ తగిలిందన్నారు పోలీసు త్యాగాలను స్మరించి ర్యాలీ నిర్వహించడం జరిగింది. పోలీస్ సిబ్బందిలు పాల్గొన్నారు.

## ఈనెల 23న ఈజీఎస్ ఓపెన్ ఫోరం

**తొలి అక్షరం/దంతాలపల్లి అక్టోబర్ 21:** ఈనెల 21న సామాజిక తణుకులో భాగంగా ఈజీఎస్ ఓపెన్ ఫోరం ఈనెల 203న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 15 నుంచి 22 వరకు ఈజీఎస్ పనులపై గ్రామసభను గ్రామంలో నిర్వహించామన్నారు 23న రైతు వేదికలో ప్రజావేదికను ఏర్పాటు చేస్తామన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రలోని పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమరవీరులు సంస్మరణ దినోత్సవం సందర్భంగా,పోలీస్ స్టేషన్ పై మావోయిస్టుల దాడిలో, జానకిపురం ఎన్కౌంటర్లో అసువులు బాసిన ఎస్ఐలు సిద్దయ్య,చాంద్ పాషా,ఏఎస్ఐ మెయినుద్దీన్,కానిస్టేబుల్ నాగరాజు,హెూంగార్డ్ లింగయ్య చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన స్థానిక హౌస్ ఆఫీసర్, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్,పోలీసు సిబ్బంది.

## గిరిప్రదక్షిణలో పాల్గొననున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో బుధవారం రోజున ఉదయం 5:30 నిమిషాలకు స్వామివారి స్వాతి నక్షత్రం సందర్భంగా యాదగిరిగుట్టలో నిర్వహించే గిరి ప్రదక్షిణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొననున్నారు. ప్రతి ఒక్కరు ఈ గిరిప్రదక్షిణలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నారు.

## సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి

**జిల్లా పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 21:** సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు.తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన “తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని తెలిపారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం “తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వేను చేపట్టిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాలని కోరారు.

